# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 248 పేజీలు - 6 మంగళవారం 30 జూలై 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




### ఎంఐఎంకు కెసిఆర్, రేవంత్

## ఇద్దరూ లొంగిపోయారు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** గతంలో టిఆర్ఎస్ కారు స్టీరింగ్ మా చేతిలో ఉందన్నా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం పట్టనట్టే ఉన్నాడని, ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా మజ్లిస్ కు పూర్తిగా లొంగిపోయిందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. అసెంబ్లీలో అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు ఆయన దురహంకారానికి నిదర్శనమని అన్నారు. ఎవరో ఒక పోలీస్ తప్పు చేస్తే మొత్తం పోలీస్ వ్యవస్థను, పోలీసుల ఆత్మ ధైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. సోమవారం బండి సంజయ్ హైదరాబాద్‌లో ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేశారు. పాతబస్తీలో ట్రాఫిక్ చలాన్లు కట్టకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా, చట్టాలను ఉల్లంఘిస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్న ఎంఐఎం గుండాలపై పోలీసులు చట్ట ప్రకారం తీసుకోవాల్సిందేనని అన్నారు. రాత్రి 10 దాటితే పాతబస్తీలో పోలీసులు రావద్దని అక్బరుద్దీన్ ఓవైసీ అంటున్నారని,పాతబస్తీ ఏమైనా ఓవైసీ జాగీరా? లేక పాతబస్తీ ఏమైనా పాకిస్తాన్ లో ఉందని భావిస్తున్నాడా? లేక ఇంకా నిజాం రజాకార్ల పాలనే కొనసాగుతుందని అనుకుంటున్నాడా? అని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. రాత్రి 10 తర్వాత ఓల్డ్ సిటీలో నేనే ఉంటా, పోలీసులు ఎట్లా వస్తారో చూస్తా అని అక్బరుద్దీన్ బెదిరింపులకు దిగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉండటం కాంగ్రెస్ చేతకానితనానికి నిదర్శనమని దుయ్యబట్టారు. పాతబస్తీ లో కరెంట్ నష్టాలు రావడం లేదని అక్బరుద్దీన్ మాట్లాడితే ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటని అన్నారు. సర్కారుకు దమ్ముంటే కరెంట్

వివరాలు 2లో





## నేడు రైతు రుణమాఫీ

# రెండో విడత నిధుల విడుదల

- రూ.లక్షన్నర లోపు రుణం ఉన్న రైతుల ఖాతాలోకి నిధులు
- అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- నేడు సభలో రుణమాఫీపై చర్చ పెట్టే ఆలోచనలో సర్కార్
- వచ్చె నెల రూ.2లక్షల వరకూ రుణమాఫీ

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** రేండో విడత రైతు రుణమాఫీపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామన్న హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పుడు రెండో విడత రైతు రుణమాఫీకు సిద్ధమైంది. ఈ నెలాఖరులో రెండో విడత, వచ్చే నెల మొదటి వారంలో మూడో విడత నిధులు విడుదల చేస్తామన్న ప్రకారమే రేపు నిధులు విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేసే విషయమై ఆర్థిక శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.. లక్షన్నర లోపు రుణం ఉన్న రైతుల ఖాతాలోకి రేపు నిధులు జమ కానున్నాయి.. ఇక రెండో విడుత రుణ మాఫీ నిధులను అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ విడుదల చేయనున్నారు.. **రుణమాఫీపై నేడు చర్చ...**నేడు సభ లో రుణమాఫీపై తెలంగాణ సర్కార్ చర్చ పెట్టే ఆలోచనలో ఉన్నట్లు విశ్వనీయ సమాచారం. రేపు కూడా సభలో 19 శాఖల పద్దులపై చర్చ నేపథ్యంలో ప్రకటన ఐనా చేయాలని

వివరాలు 2లో

## రేవంత్ పీసీసీ చీఫ్ అయినా.. సీఎం అయినా అది కేసీఆర్ పుణ్యమే.. స్పష్టం చేసిన హరీశ్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అయినా, ఇప్పుడు సీఎం అయినా అది కేసీఆర్ పుణ్యమే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు.తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే మేము రాజీనామా చేశాం.. రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదు. రేవంత్ లాంటి వాళ్ళు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయి. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుంది. కేసీఆర్ లాగా రాజీనామాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా? కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ప్రకటన వచ్చింది. 14 యేండ్ల తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదు. కేసీఆర్ తెలంగాణ సాధించకపోతే ఈ రేవంత్ చంద్రబాబుతోనే ఉండేవారు. రేవంత్ తెలంగాణ ఉద్యమకారులపై దాడికి రైఫిల్‌తో బయలుదేరారు. అలాంటి రేవంత్ తెలంగాణ ఛాంపియన్‌ను తానే అని చెప్పుకోవడం దయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు అయినా ఇపుడు సీఎం అయినా అది తెలంగాణ వచ్చిన ఫలితమే.. కేసీఆర్ పుణ్యమే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

**తెలంగాణ ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఏ పార్టీనైనా ఒప్పించారా?**


జైపాల్ రెడ్డి పెద్ద తెలంగాణ వాది తాను చిన్న తెలంగాణ వాది అని రేవంత్

వివరాలు 2లో

### పంచాయతీ ఎన్నికలపై

# సర్కార్ ఫోకస్..

## 33 జిల్లాల కలెక్టర్లకు సిఎస్ కీలక ఆదేశం..!




**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** వీలైనంత తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ కసరత్తును ప్రభుత్వ యంత్రాగం స్పీడప్ చేసింది. ఈ క్రమంలోనే వచ్చే నెల (ఆగస్ట్) 2, 3 తేదీల్లో ప్రతి జిల్లా నుండి ఐదుగురికి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఈసీ శిక్షణ ఇవ్వనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఈ ఏడాది జనవరిలో గ్రామ పంచాయతీల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ లేకపోవడంతో ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. దీంతో వీలైనంత తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అయితే, పాత బీసీ రిజరేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా లేక.. రాష్ట్రంలోని బీసీ ఓటర్లను లెక్కించి బీసీ కమిషన్ ఇచ్చిన నివేదికగా ఆధారంగా ఎన్నికలు కండక్ట్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

## దేశంలో భయానక వాతావరణం ఉంది: రాహుల్ గాంధీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జులై29:** బడ్జెట్ సెషన్ రెండో వారం సమావేశాలలో నేడు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కేంద్ర బడ్జెట్ 2024పై లోక్ సభలో మాట్లాడుతూ "దేశంలో భయానక వాతావరణం ఉంది" అన్నారు. అంతేకాక "దేశంలో పెద్ద పారిశ్రామిక వ్యాపారవేత్తలను ప్రోత్సహించి గుత్తాధిపత్యం కట్టబెడుతున్నారు. ట్యాక్స్ టెర్రరిజం అంశాన్ని బడ్జెట్ అసలు స్పృశించనే లేదు. చిన్న వ్యాపారాలకు గడ్డు పరిస్థితులు సృష్టిస్తున్నారు. కమలం తాలూకు చక్రవ్యూహాన్ని రచించి భారత్ ను అందులో చిక్కుకునేలా చేశారు" అన్నారు.

### ముదిగొండ మారణహెూమానికీ

## 17 ఏళ్లు: కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** ముదిగొండ మారణహెూమం జరిగి 17 ఏళ్లు గడిచాయని ఎక్స్ లో బిఆర్ఎస్ వర్కింగ్ కెటిఆర్ తెలిపారు. 2007వ సంవత్సరంలో జానెడు జాగా కోసం ఖమ్మం జిల్లా ముదిగొండలో నిరుపేద రైతుల శాంతియుతంగా రోడ్డెక్కి నిరసన తెలియజేస్తున్నారు. నిరుపేద రైతుల, కమ్యూనిస్టులను పిట్టలను కాల్చినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. అప్పటి రాక్షస కాంగ్రెస్ ఆధ్వర్యంలో విచక్షణారహితంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు.

## ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి లేని ఉపయోగం: మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులు అయినా రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చి కిషన్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.. సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. కేంద్ర పర్యాటక మంత్రిగా నగరానికి చేసిందేమీ లేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌ను సిద్ధం చేయడానికి ముందే రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. అయినా ఎలాంటి సహకారం లేదని విమర్శించారు. గంగా ప్రక్షాళనకు బడ్జెట్ కేటాయించిన కేంద్రం.. మూసీ అభివృద్ధికి మాత్రం ఎందుకు ఇవ్వదని నిలదీశారు. కారణం లేకుండానే కేసీఆర్ నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, దానికి నిరసనగానే తాము ఆ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నామన్నారు. తమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజ్ కట్టకపోవడం వల్ల భారీ నష్టం జరిగిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద నీరు పంప్ చేయడానికి అవకాశం లేదని ఎన్డీఎస్ఏ చెప్పిందన్నారు. బడ్జెట్ లో హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించిన సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, మెట్రోలకు ప్రభుత్వం ఆర్థిక ఊతం ఇచ్చిందని చెప్పారు.

## మల్లన్న సన్నిధిలో తెలంగాణ హైకోర్ట్ జస్టిస్.. ఏపీ డీజీపీ ప్రత్యేక పూజలు..!



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈ వీ వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆర్కే మీనా దర్శించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున శ్రీకృష్ణరాయ గోపురం వద్దకు చేరుకున్న వారికి దేవస్థానం ఈఓ పెద్దిరాజు, అర్చక, వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. జస్టిస్ ఈవీ వేణుగోపాల్, ఆర్కేమీనాలు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకాలు, కుంకుమార్చనలు చేసుకున్నారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేయించారు. స్వామి వారి చిత్రపటం, ప్రసాదం, జ్ఞాపికను అందించారు. ఈఓ పెద్దిరాజుతోపాటు ఆలయ అధికారులు, శ్రీశైలం వన్ టౌన్ సీఐ ప్రసాద్ రావులు పాల్గొన్నారు.

## తెలంగాణ నుంచి తరలిస్తున్న అక్రమ మద్యం సీజ్.. వ్యక్తి అరెస్ట్

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** తెలంగాణ నుండి మోటార్ సైకిల్‌పై అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను శ్రీశైలం పోలీసులు పట్టుకున్నారు. తెలంగాణ నుంచి మద్యం తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ రావు, సిబ్బంది రఘునాథుడు, బాలకృష్ణ, మహేష్, శంకర్, అమర్నాథ్ రెడ్డి తదితరులు శ్రీశైలం దేవస్థానం టోల్ గేటు వద్ద తనిఖీ చేశారు. ఆ తనిఖీల్లో ఒక వ్యక్తి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న సంగతి పోలీసులు గుర్తించారు. ఆయన్ను అదుపులోకి తీసుకోవడంతోపాటు అతనివద్ద నుంచి 70 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రిమాండ్‌పై జైలుకు పంపారు. పట్టుబడిన ముద్దాయి ఆకుల వంశీ అలియాస్ సన్నీ (19) నంద్యాల జిల్లా శ్రీశైలం మండల కేంద్రంలోని కొత్తపేట వాసి అని తేలింది. తెలంగాణ నుంచి తీసుకొస్తున్న 70డీకే డబుల్ కిక్ సుపీరియర్ విస్కీ బాటిళ్లు, డామినార్ మోటారు సైకిల్‌ను పోలీసులు జప్తు చేశారు.



# కౌశిక్ రెడ్డీ దురహంకారం తగ్గించుకో: సీతక్క

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క ఘాటుగా బదులిచ్చారు. శాసనసభలో సోమవారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై జరిగిన చర్చ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ సీతక్కకు ఏమీ తెలియదని, ఆమెకు నాలెడ్జ్ లేదని చెప్పడంతో పెద్ద దుమారం రేగింది. స్పీకర్ సహా మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీతక్క లేచి మాట్లాడుతూ ఒకవైపు బస్సులు పెంచాలంటూనే, మరో వైపు ఆటో వాలాలపై మొసలి కన్నీరు కారుస్తున్న కౌశిక్ రెడ్డి నీ దురంహకార్నిన తగ్గించుకో, నీలా దర్మార్గమైన నాలెడ్జ్ నాకు లేదంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేసే నాలెడ్జ్ మాత్రమే నాకుందంటూ మంత్రి వ్యాఖ్యానించారు. దూర ప్రాంతాల్లో మాత్రమే బస్సులు నడుస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు బాగానే నడుస్తున్నాయని, బస్సులు పెంచి ఆటో కార్మికుల పొట్ట కొట్టాలా? ఆటో వాళ్లను రెచ్చగొట్టే రాజకీయం వద్దంటూ హితవు పలికారు. మహిళలకు పథకాలు ఇవ్వాలా, ఇవ్వద్దా చెప్పండంటూ ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం పట్ల విపక్షాల ఎమ్మెల్యే ధ్వంధ వైఖరిని ప్రదర్శిస్తున్నారని, అసలు ఉచిత బస్సు ప్రయాణంపై మీ వైఖరేంటో స్పష్టంగా చెప్పాలని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను మోసం చేసిందని, వారికి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం బడ్జెట్ లో కేటాయింపులు చేయలేదని అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు సౌకర్యంతో ఇబ్బందులు ఉన్నాయని, అవన్నీ మంత్రి సీతక్కకు తెలియదని, ఆమెకు నాలెడ్జ్ లేదని కౌశిక్ రెడ్డి అన్నారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్



ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుబట్టారు. మహిళా సభ్యురాలిని అలా అనడం సరికాదని, వెంటనే ఆమెకు క్షమాపణ చెప్పాలని సూచించారు. మంత్రి సీతక్క పై చేసిన వ్యాఖ్యలను తాను వెనక్కి తీసుకుంటున్నట్లు కౌశిక్ రెడ్డి స్పీకర్‌కు తెలిపారు.

## నేడు రైతు రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి) సర్కార్ భావిస్తుంది.

### తొలి విడతలో సాంకేతిక సమస్యలు..

కాగా.. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు మాఫీ చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా కొంత మంది రైతుల ఖాతాల్లో నగదు పూర్తిగా జమ కావడం లేదని ఫిర్యాదులు అందుతుండటంతో దీనిపై మంత్రి తుమ్మల స్పందించారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా కొంత మంది రైతుల ఖాతాల్లో నగదు పూర్తిగా జమ కావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని దీనిపై మంత్రి తుమ్మల వివరణ ఇచ్చారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు మాఫీ అవుతుందని భావించగా కొంత మంది రైతుల ఖాతాల్లో సాంకేతిక సమస్యల వల్ల అది సాధ్యం కాలేదు. రుణమాఫీ సొమ్మును రిజర్వ్ బ్యాంకు ఈ–కుబేర్ విధానంలో జమ చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 17 వేల 877 మంది లబ్ధిదారుల ఖాతాల్లో 84.94కోట్ల రూపాయలు జమ కాలేదన్నారు. ఆ నిధులు ఆర్‌బీఐ వద్దే ఉన్నాయని తెలిపారు.

## రేవంత్ పీసీసీ చీఫ్ అయినా.. సీఎం అయినా అది కేసీఆర్ పుణ్యమే.. స్పష్టం చేసిన హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఏ పార్టీనైనా ఒప్పించారా? కేసీఆర్ 36 పార్టీలను ఒప్పించారు. తెలంగాణ వస్తుంది అనే వాతావరణం ఏర్పడ్డాకే రేవంత్ తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని సీఎం రేవంత్ మాట్లాడుతున్నారు. కాంగ్రెస్‌కు గతంలో దేశంలో రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా రాలేదు అయినా ఆ పార్టీ పని అయిపోయిందా..? రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని మేమే ఓడించాం.. కాంగ్రెస్ పని అయిపోయిందా..? ఎంపీ ఎన్నికల్లో గతంలో కాంగ్రెస్ 18 రాష్ట్రాల్లో ఖాతా తెరవలేదు..కాంగ్రెస్ పని అయిపోయిందా..? ఇండియా కూటమి 28 పార్టీలతో ఏర్పడ్డది. కాంగ్రెస్ అందులో గెలిచిన సీట్లు 99. తమకు కూడా మంచి రోజులు వస్తాయని, మళ్లీ అధికారం చేపడుతామని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు.

## ఎంఐఎంకు కెసిఆర్, రేవంత్ ఇద్దరూ లొంగిపోయారు

(మొదటి పేజీ తరువాయి)

నష్టాలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం ముందు భారీ బహిరంగ సభ నిర్వహించి జైశ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లిలా చేశాం, ఇప్పుడు పాతబస్తీ మా అడ్డా ఎవరు రావద్దంటే ఊరుకునేది లేదని, బిజెపి సత్తా చూపిస్తామని, అక్బరుద్దీన్‌కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. కొత్త చట్టాలను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలంటూ అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు.

## సభలో విద్యుత్తు అంశంపై కోమటిరెడ్డి, జగదీశ్ రెడ్డి మాటల యుద్ధం





**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** తెలంగాణ అసెంబ్లీలో నేడు విద్యుత్ అంశంపై వాడీవేడి చర్చలు జరిగాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ మంత్రి , ప్రస్తుత బిఆర్ఎస్ ఎంఎల్ఏ జగదీశ్వర్ రెడ్డి విద్యుత్తు అంశంపై వాదోపవాదాలు చేసుకున్నారు. ‘ అనేక కేసుల్లో నిందితుడైన జగదీశ్ రెడ్డిని ఏడాది పాటు నల్గొండ నుంచి బహిష్కరించాలి” అని కోమటిరెడ్డి అనగా, “ కోమటి రెడ్డి అభియోగాల్లో ఒక్కటి నిరూపించినా సభలో ముక్కు నెలకు రాసి రాజీనామా చేసి పోతానని” జగదీశ్వర్ రెడ్డి జవాబిచ్చారు. “ఒకవేళ ఆరోపణలను నిరూపించలేకపోతే కోమటి రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి” అని సవాల్ విసిరారు.“ నాపైన ఒకటి కాదు మూడు హత్య కేసులు మోపారు. ఆ కేసుల్లో కోర్టులు నన్ను నిర్ధోషిగా తేల్చాయి. వాళ్లు చెప్పిన కేసులపై సభా కమిటీ వేయండి. నేను మాట్లాడితే సిఎం ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు? మా నాయకుడు కెసిఆర్ హరిశ్చంద్రుడే. చంద్రబాబు సంచులు మోసి జైలుకు వెళ్లింది సిఎంయే. విద్యుత్ కోతలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు” అని జగదీశ్వర్ రెడ్డి తన అభిప్రాయాలు వెల్లడించారు. ఇదిలావుండగా విద్యుత్ పైనే కాక సింగరేణి సమస్యలపై కూడా మాట్లాడాలని సిపిఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. సింగరేణిని, కార్మికులను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు.

## కాంగ్రెస్ పాలనలో వేలాది రైతుల ఆత్మహత్యలు:ఈటల

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 50 ఏండ్లకు పైగా కాంగ్రెస్ పాలించిందని, వారి పాలనలో దేశంలో వేలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఢిల్లీ పార్లమెంట్ సమావేశాల్లో సోమవారం ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో తొలిసారిగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2014 వరకు వ్యవసాయం కోసం కాంగ్రెస్ చేసిందేమీ లేదని ఆయన మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయలేదని ధ్వజమెత్తారు. మోడీ ప్రధాని అయ్యాక 2014–.15లో రూ.1360 ఉన్న కనీస మద్దతు ధరను రూ.2320కు పెంచారని ఈటల తెలిపారు. ప్రతిపక్ష నేతలు వ్యవసాయం, నిరుద్యోగం, సోషల్ జస్టిస్ అంటూ అనేక మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. సోషల్ జస్టిస్ గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సహజసిద్ధమైన వ్యవసాయం ద్వారా దిగుబడి తగ్గవచ్చని,కానీ కేన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయని మోడీ సర్కార్ ఈ ఆలోచన చేస్తోందన్నారు. తెలంగాణలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు దళితుడు, గిరిజనుడు, ఓబీసీ కానీ ముఖ్యమంత్రి అయింది లేదన్నారు. 2014, 2019లో కాంగ్రెస్‌కు పార్లమెంట్‌లో ప్రతిపక్ష గౌరవం కూడా దక్కలేదని ఈటల చురకలంటించారు. అప్పుడు రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా కూడా లేరని, ఈసారి ప్రతిపక్ష హోదా రాగానే రాహుల్ ప్రతిపక్ష నేతగా ఎన్నుకోబడ్డారని రాజేందర్ వివరించారు. కేంద్ర బడ్జెట్లో నిరుద్యోగుల కోసం ఆలోచన చేసి శిక్షణ కోసం నిధులు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తాను మాజీ ఆర్థికమంత్రినని, కాంగ్రెస్ నేతలు ఈ బడ్జెట్ ప్రజల బడ్జెట్ కాదని, పనికొచ్చే బడ్జెట్ కాదని విమర్శలుచేస్తున్నారనిమండిపడ్డారు. వారుచేస్తున్నఆరోపణలన్నీనిరాధారమైనవనిఈటల కొట్టిపారేశారు.



## ఉరకలెత్తిన కృష్ణమ్మ.. తెరుచుకున్న శ్రీశైలం జలాశయ క్రస్ట్ గేట్లు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై29:** ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో కృష్ణమ్మకు వరద పోటెత్తింది. దీంతో జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్దఎత్తున నీరు వస్తుండటంతో ప్రాజెక్టు పూర్తిగా నిండి పోయింది. ఈ నేపథ్యంలో సోమవారం అధికారులు 9 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువ నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేశారు. నిజానికి నేటి సాయంత్రం 4 గంటలకు ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కానీ, వరద పోటెత్తడంతో ముందుగానే నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో దిగువ ప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులను అప్రమత్తం చేస్తున్నారు. కాగా, ప్రస్తుతం జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలం జలాశయానికి 4,36,433 క్యూసెక్కుల వరద వస్తుండగా, 62,857 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 876.70 అడుగులకు చేరుకుంది. గరిష్ఠ నీటినిల్వ 215.8070 టీఎంసీలకుగాను ఇప్పుడు 171.8625 టీఎంసీలకు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల ప్రాజెక్టుకు 3.5 లక్ష క్యూసెక్కుల వరద వస్తుండగా 41 గేట్ల ద్వారా 3 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 317.73 మీటర్లు. జలాశయంలో ఇప్పుడు 5.42 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.



## స్పాట్ డిగ్రీ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుకు ఆహ్వానం

**- డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేక ప్రవేశాలు**

**- తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ డిగ్రీ కళాశాల మరిపెడ**



**తొలి అక్షరం/మరిపెడ,జూలై29:** మహబూబాద్ జిల్లా తెలంగాణ గిరిజన గురుకులసంక్షేమ డిగ్రీ కళాశాల మరిపెడలో (ఆర్లగడ్డ తండా స్టేజి దగ్గర) డిగ్రీ ప్రథమ సంవత్సరంనందు బిఎస్సి(బిజెడ్సి),బిఎస్సి(ఎంపీసీఎస్),బి.కామ్(కంప్. ఆపిల్) కోర్సులలో మిగిలిన ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ జరుగుతున్నవి.ఇందుకోసం అర్హులైన ఇంటర్ ద్వితీయ సంవత్సరము పూర్తి చేసుకున్న విద్యార్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జలగం సతీష్ గౌడ్ తెలిపారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....స్పాట్ అడ్మిషన్ కు హాజరయ్యే విద్యార్థులు వెంటనే వారి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు జిరాక్స్ సెట్లు,ఆధార్ కార్డ్,ఫోటోలు తమతో తీసుకొని రావలని పూర్తి వివరాలకు 9000251788, 9948351138 నెంబర్ లలో సంప్రదించాలని అన్నారు.పూర్తి అధ్యాపక బృందం,ప్రత్యేక ప్రయోగశాల ,లైబ్రరీలతో పాటుఅన్ని రకాల వసతులను ఉచితంగా అందించ నున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని పేద,వెనుకబడిన,గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## శ్రీనివాస్ భౌతికయానికి నివాళు లర్పించిన చావా శివరామకృష్ణ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై29:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జడల శ్రీనివాస్ గౌడ్ గత మూడు రోజులగా జ్వరంతో బాధపడుతు జ్వరం తీవ్రత ఎక్కువై బ్రెయిన్ కు ఎక్కటంతో ఆదివారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా మార్గం మధ్యలో మృతి చెందారు.జడల శ్రీనివాస్ మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ జడల శ్రీనివాస్ భౌతికకాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచి మనోధర్యం కల్పించి శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, మిర్యాల విక్రం రెడ్డి,ఎన్నమ్ సుధాకర్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్, జడల నగేష్ గౌడ్,షేక్ సైదా,చీకటి శ్రీను,జడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

**- పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై29:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నందీశ్వర్ అధ్యక్షుతన జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ...కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని ప్రభుత్వాలను ప్రశ్నించారు.? ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చొరవ చూపాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరల కనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు రూ.2500 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.అనంతరం పిడిఎస్యు తొర్రూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తొర్రూర్ డివిజన్ అధ్యక్షులుగా బి.నందీశ్వర్,ప్రధాన కార్యదర్శిగా రామ్ చరణ్,ఉపాధ్యక్షులుగా లోకేష్,సహాయ కార్యదర్శిగా గణేష్,కోశాధికారిగా నరేందర్, సభ్యులుగా వీరన్న, సిద్దు,రవీందర్, డి.సాయి,ఎల్. సుమన్,బి. రవీందర్, సాగర్ తదితరులు ఎన్నికయ్యారు.



## సీజనల్ వ్యాధులను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జూలై29:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రబలిన సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే వారికి వైద్యం చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)జిల్లా అధ్యక్షుడు కందాల రంగయ్య అన్నారు.నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సంఘము ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతాలలోనూ,మైదాన ప్రాంతం గ్రామాలలో కనీస పారిశుభ్రత కరువైందని ఫలితంగా దోమలు ఈగలు మురికి నీటితో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ అవసరమైన పరీక్షలు మందులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభంలోనే రానున్న సీజనల్ వ్యాధుల ప్రమాదాన్ని ప్రజలకు చెప్పి చైతన్యవంతం చేయాల్సిన వైద్య,ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో ఫార్మింగ్ చేయటం,బ్లీచింగ్ పౌడర్ చల్లటం మురికి నీరు నిల్వ లేకుండా చూడటం,చెత్తాచెదారాన్ని వెంటవెంటనే తొలగించడం లాంటి పనులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించిన ఫలితంగా విష జ్వరాలతో ప్రజలు మంచాన పడుతున్నారని అన్నారు. హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి మొబైల్ వైద్యశాలలు ఆదివాసి గ్రామాలు,గిరిజన గుడాలు, దళిత వాడలు ఇతర పేదల ఇండ్లకు ఇండ్లకు పోయి పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు చెప్పాలని ఆయన సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని అందుకు ప్రత్యేక నిధులు ప్రతి హాస్పిటల్కు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు అన్ని శాఖల అధికారులు చొరవచేసి వైద్య సహాయాన్ని పేదలు వర్గాల ప్రజలకు అందించాలని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే మా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన తెలియజేశారు. జిల్లా కార్యదర్శి ఇరుగు అనిల్, జిల్లా నాయకులు ఏరుగొండ ప్రవీణ్,ధారావత్ సంతోష్, మంగళపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.



## 26 కోట్లతో వైద్యశాల అభివృద్ధికి ఖర్చు చేయాలి

**- మండల అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై29:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్నప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా ఉంచాలని,వైద్యశాల అభివృద్ధికి కేటాయించిన 26 కోట్ల నిధులను ఖర్చు చేసి అభివృద్ధి చేయాలని, సిబ్బంది,డాక్టర్స్ నియామకాన్ని చేపట్టాలని, కూసుమంచికి తరలిస్తున్న సామాగ్రిని ఇక్కడే ఉంచాలని,మండల అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో భారీ ర్యాలీని ధర్నాలు నిర్వహించడం జరిగింది.స్థానిక ప్రభుత్వ వైద్యశాల నుంచి భారీ ర్యాలీ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రసంగించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు,షేక్ బషీరుద్దీన్, టిఆర్ఎస్ నాయకులు చావా వేణు,టిడిపి పార్లమెంటు అధ్యక్షులు కొండబాల కరుణాకర్, సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, బీఎస్పీ నాయకులకు కొమ్ము పూలే, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతరాల నాగభూషణం, వైఎస్ఆర్సిపి నాయకులు బాలాజీ, సిపిఐ మండల సాయి కార్యదర్శి చీమ రామకృష్ణ సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ తిరుమలాయపాలెం పార్టీల అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కొరకు గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురుగా చేస్తున్న సంగతి తెలిసిందే అని, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అధికారులు,ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని దాదాపు 500 మంది ప్రజానీకంతో భారీ ర్యాలీని నిర్వహించి అనంతరం ధర్నా చేయడం జరిగింది అని వారు వివరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తిరుమల పాలెం పిహెచ్సి ని 30 పడకల నుంచి 100 పడకలగా మార్చినట్లు వారి సందర్భంగా గుర్తు చేశారు.ఖమ్మం జిల్లా కేంద్రంగా మెడికల్ కళాశాల రావటంతో దానికి అనుబంధం గా తిరుమలయపాలెం ప్రాథమిక వైద్యశాలను అనుసంధానం చేసినట్లు,ఈపీహెచ్సీ అభివృద్ధికి 26 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వారి సందర్భంగా తెలియజేశారు.అలాగే డాక్టర్స్ ఇతర సిబ్బంది పోస్టింగులు కూడా పెంచినట్లు వారు అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈపీఎఫ్సీ ని డెవలప్ చేయకుండా ఇక్కడికి వచ్చిన నిధులు ఫర్నిచర్ ని కూసుమంచి తరలిస్తున్నట్లు వారు ఆరోపించారు.అలాగే ఆన్లైన్లో సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివరాలుఆన్లైన్ కనపడలేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి ఇక్కడకు వచ్చి నిధులు ఇక్కడే ఖర్చు పెట్టి ఈ తిరుమలాయపాలెం ప్రభుత్వ వైద్యశాలను 100 పడక హాస్పిటల్ గా చేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.వచ్చిన 26 కోట్ల నిధులను ఇక్కడే కేటాయించి అభివృద్ధి చేయాలని వారు అన్నారు.ఆన్లైన్లో కూడా ఈ ప్రభుత్వ వైద్యశాల కనపడాలని వాళ్ళు సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శ్రీనివాస్ రెడ్డి కనుసందులోనే ఈ పని జరుగుతున్నట్లుగా వాళ్ళ ఆరోపించారు. మాయమాటలతో ప్రజల్ని మోసం చేయలేరని ఈ హాస్పిటల్ కి ఇబ్బంది జరిగితే సహించేయలేదని శ్రీనివాస్ రెడ్డి మండలంలో తిరగని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.వెనుకబడిన మండలంలో వచ్చిన మంచి అవకాశం అని, ముఖ్యంగా రోగాల బారిన పడుతున్న మండలంలోని గ్రామీణ ప్రజలకు మంచి



అవకాశం ఉందా భావించిన ప్రజలు ఈ ప్రభుత్వ నిర్ణయాలతో ఇబ్బంది జరుగుతుందని వారు అన్నారు. కాబట్టి హాస్పిటల్ ఇక్కడే కొనసాగించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ, బిఆర్ఎస్, టిడిపి వైఎస్ఆర్సిపి,ఎమ్మార్పీఎస్,బీఎస్పీ,సిపిఎంఎల్ పార్టీల కార్యకర్తలు, మండల ప్రజలు పాల్గొన్నారు.ఈ ర్యాలీలో సిపిఎం పార్టీ నాయకులు తుళ్లూరు నాగేశ్వరావు పద్మనాభల సుధాకర్,కొలిచలం స్వామి,సిఐటియు మండల కార్యదర్శి వర్షపొంగు వీరన్న,నర్సుల వెంకటేష్ దొడ్డ లింగస్వామి కుమ్ము నాగేశ్వరరావు,పప్పుల ప్రసాద్,ఉపేందర్,మద్దిలేని శ్రీను,ముత్తయ్య,దొండేటి నిర్మల్ రావు,టిఆర్ఎస్ నాయకులు గంట కృష్ణ,గుగ్గిళ్ళ అశోక్,పూలే పొంగు వెంకటేశ్వర్లు,బిఎంపి జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్, కాంపాటి బాబురావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గొర్రెపాటి రమేష్,నీరుడు లలిత,నూక తొట్టి సౌభాగ్యం, మల్యుడు భాగ్యమ్మ,గోవింద తిరుపతమ్మ,గొలుసు ఉపేందర్, పప్పుల ఉపేందర్,పప్పుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ వెంకన్నకు ఘన సన్మానం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై29:** వరంగల్ మహా నగర పలక సంస్థ లో అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ గా పనిచేస్తున్న భానోతు వెంకన్న నాయక్ వరంగల్ బల్దియా నుండి జిహెచ్ఎంసికి పదోన్నతి పై బదిలీ కావడంతో గ్రేటర్ వరంగల్ లోని గోర్ బంజారా పలు సంఘాలు శాలువాతో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఆదివారం హన్మకొండ లోని జివిఎస్ కన్వెన్షన్ హాల్లో గోర్ బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎంపీ,బిజెపి రాష్ట్ర నాయకులు అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ... సిటీ ప్లానర్ వెంకన్న నాయక్ తన వృత్తిని దైవంగా భావించి విశిష్ట సేవలు అందించి గోర్ బంజారా జాతికి సైతం సేవలు అందిస్తూ జాతి సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్తూ రానున్న రోజుల్లో జాతి ప్రాముఖ్యతను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.(గోర్ బోలీ) బంజార భాష ను 8 వ షెడ్యూల్ లో చేర్చె విధంగా బంజారాలు ఐక్యత గా ఉండి పోరాడాలని కోరారు.సన్మాన గ్రహీత అడిషనల్ చీఫ్ సిటి ప్లానర్ భానోత్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ...ఎక్కడ పుట్టిన ఎక్కడ పెరిగిన బంజారా జాతి సంప్రదాయాలను మరిచిపోకూడదని, గోర్ బోలిని,సీత్ల,తీజ్ పండగలను ప్రపంచంలోనీ అగ్రదేశాల్లో ఉద్యోగరీత్యా స్థిరపడిన వారు సైతం జరుపుకొని తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్నారని,రానున్న రోజుల్లో గోర్ బంజారాలు ఐక్యతగా ఉండి తమ హక్కులను రాష్ట్రం,కేంద్రంలో రావాల్సిన తమ వాటాలను సాధించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాగ్య నాయక్,రాష్ట్ర తహసిల్దార్ ల సంఘం ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ చౌహన్,గోర్ సేనా రాష్ట్ర అద్యక్షులు బాణోతు కిరణ్,గోర్ సిక్వాడి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కున్సోత్ హట్యా నాయక్, ఎస్బిఐ ఏజీఎం శంకర్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ తేజావత్ బాలాజీ నాయక్, కో-ఆపరేటివ్ యాకుబ్ నాయక్,తెలుగు పీఠాధిపతి భూక్యా బాబురావు,మానవ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బాధావత్ రాజు నాయక్,బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఎన్.నాయక్, భూక్యా సాంబయ్య నాయక్,జెడ్.రాందాస్,గోర్ మాటి మలావ్ వెల్ఫేర్ సొసైటీ నుండి ఎంఈఓ రాములు నాయక్,రవీందర్ నాయక్,భూఖ్య మల్సూర్ అసిస్టెంట్ ఇంజనీర్,మహేశ్వర్ నాయక్,ఎస్సై గంగు నాయక్, వాల్య నాయక్, సన్మాన కార్యక్రమ నిర్వాహకులు గోరు బంజారా సేవాలాల్ సంక్షేమ సంఘం కోశాధికారి గుగులోతు తిరుపతి, సహాయ కార్యదర్శి వినేష్ , గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్,బిజెపి నాయకులు మాలోతు నాను నాయక్,గుగులోత్ మదన్, బాదా వత్ ప్రదీప్,ఆర్టీసి సజ్జన్ నాయక్, గోపాల్పురం సేవాలాల్ దేవాల కమిటీ సభ్యులు జవహర్లాల్,జవహర్,రామ్ చంద్రు,ఎస్సీఎస్టీ అట్రాసిటీ మెంబర్లు జవహర్లాల్,ఉషన్ నాయక్,డా.చందు,గోర్ బంజార ప్రముఖులు,ఉద్యోగులు పాల్గొన్నారు.



# న్యాయ స్థానాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి

**- ఆగస్టు7,8,9న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**- జేఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై29:** న్యాయస్థానాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ డిమాండ్ చేశారు.సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ సంఘం జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్, టిఎంజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో కలసి మాట్లాడుతూ..జాతీయస్థాయిలో మాల,మహార్ అనుబంధ కులాల సంక్షేమ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేశారు.మహిళా రిజర్వేషన్ను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు.బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ చట్టం తీసుకురావాలన్నారు.రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని కోరారు అనేక జాతీయ స్థాయి డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయ మాల మహానాడు ఢిల్లీ వేదికగా గొంతెత్తి పోరుబాటకు సిద్ధమైందన్నారు. ఆగస్టు7,8,9న ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమాన్ని అంబేద్కర్ వాదులు మాల బిడ్డలు బీసీలు పెద్ద ఎత్తున హాజరై చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరారు. ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జిల్లాలో ఉన్న మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు గార అనిల్,జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం,మాల యువత జిల్లా నాయకులు ఎనమాల రాకేష్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్,స్థానిక యనమల శ్రీనివాస్,కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలుడు మృతి

**- ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు**

**- విచారం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**

**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై29:** డాక్టర్ల నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థి మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాలో చోటు చేసుకుంది.హనుమకొండ బాలసముద్రం లోని చక్రవర్తి హాస్పిటల్ లో జరిగింది.జ్వరంతో బాలుడు మృతి చెందగా డాక్టర్ల నిర్లక్ష్యం తో బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉందంటూ డాక్టర్లు ఇంజక్షన్ వేశారని చెబుతున్నారు.ఆ ఇంజక్షన్ వికటించే సోమవారం బాలుడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.చక్రవర్తి హాస్పిటల్ ఎదుట సోమవారం బాలుని కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మండల నాయకులు బాలుడి స్వగృహానికి చేరుకొని బాలుడి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలుడి జీవన్ తండ్రి భూక్య మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తూ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పార్టీకి సేవలు అంది స్తున్నాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపీపీ వీరారెడ్డి,మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఉమ్మడి ఎల్లాయగుడెం మాజీ ఎంపీటీసీ రమా బాయి,మైబు సింగ్ రాథోడ్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సూధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్,తప్పేట రమేష్,నాయకులు బొంత శ్రీను,కుండే కుమారస్వామి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్ బాణోత్ రమేష్ నాయక్ భాస్కర్ నాయక్ శంకర్ నాయక్ నాయకులు మెంతుల రమేష్ శ్రీనివాస్ రెడ్డి బాబు భాష బోయిన బిక్షపతి బాషబోయిన రమేష్ భూక్య సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి పక్కనే.. పొంచి ఉన్న ప్రమాదం

**- బుడ్లు పలిగిన నేటికి పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**- విద్యుత్ స్తంభాలపై పొంచి ఉన్న ప్రమాదం**



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై29:** పలుచోట్ల విద్యుత్ స్తంభాలపై బుడ్లు పలిగి.. తీగలు దర్శనమిస్తున్న ఘటన మండలంలోని పెద్దనాగరం స్టేజ్ పరిధిలోని జాతీయ రహదారి పై దర్శనమిస్తున్నాయి. స్తంభాల పైనే విద్యుత్ తీగలు నేలకు ఎప్పుడు పడతాయోనని భయం గుపిట్లో ప్రజలు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రమాదకరంగా పడి ఉన్న స్తంభాలపై బుడ్లు పలిగిన నేటికి విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని పెద్దనాగరం స్టేజ్ పరిధిలోని వరంగల్- ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న సుమారు 6 విద్యుత్ స్తంభాలపై బుడ్లు పలిగి స్తంభాల పైనే దర్శనమిస్తున్నాయి.ఒకవేళ స్తంభం పై విద్యుత్ తీగలు కింద పడితే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. మెయిన్‌రోడ్డు కావడంతో ప్రతి నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.వెంటనే సరిచేయకపోతే ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు.ఏ ప్రమాదం జరుగుతుందోనని రోడ్డు పక్కన వెళ్లే ప్రయాణికులు, గ్రామస్థులు భయపడుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి పెద్ద ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ స్తంభాల పై తీగలను సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## గుడ్డతో కుట్టిన చేతి సంచులను ఆవిష్కరణ చేసిన పూర్వ డైరెక్టర్ శ్రీ వంశీధరబాబు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై29:** లయన్స్ జిల్లా 320-డి 19 వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ నెట్ లో2024-2025 సంవత్సరానికి ఎంపికైన లయన్స్ నాయకుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో మన ప్రియతమ నాయకులు ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబు రావు జిల్లా డైనమిక్ గవర్నర్320D లయన్ నగేష్ పంపాటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅధితగా పూర్వ డైరెక్టర్ శ్రీ వంశీధరబాబు చేతులు మీదగా గుడ్డతోకుట్టిన చేతి సంచులు ను ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్లాస్టిక్ సంచులు పూర్తిగా నిషేధం చేయ్యాలని గవర్నమెంట్ ఈవిషయం లో శ్రద్దతీసుకొని ప్రజలు ఆరోగ్యం కాపాడాలి అని అన్నారు ఈ కార్యక్రమం జిల్లా ప్రథమ వైస్ గవర్నర్ లయన్ ఏ. అమర్నాథ్ రావు తో పాటు నూతనంగా ఎన్నికైన లయన్స్ నాయకులతోపాటు మన జిల్లా పాస్ట్ డిస్టిక్ గవర్నర్లు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఇతర లయన్స్ నాయకులు పాల్గొనడం జరిగింది. క్యాబినెట్ ఇన్స్టాలేషన్ చేయించిన ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ వంశీధర్ బాబు ధన్యవాదములు. మన గవర్నర్ ఎంపవర్ నినాదాన్ని బలోపేతం చేయడానికి ప్రతి లయన్స్ క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టడానికి పదవీ ప్రమాణం చేసిన ప్రతి ఒక్క లయన్స్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన ప్రియతమ గవర్నర్ నినాదమైన ఎంపవర్ లోని ప్రతి క్లబ్ వారు గుడ్డతొ తయారు చేసిన చేతి సంచులను పంపిణి చేసే కార్యక్రమాలుచేపట్టాలని, తెలియజేశారు.లయన్ లయన్ అన్నెం కోటిరెడ్డి, జిల్లా320D చేర్మెన్ ప్లాస్టిక్ నివారణ కమిటీ ఈ కార్యక్రమం లో లయన్ జి జి ఆర్ సూర్యరాజ్ ,లయన్ శ్రీమతి విజయలక్ష్మి, లయన్ అనంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి : మాజీ మంత్రి ఎర్రబెల్లి

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 29 :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుఅన్నారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందన్నారు.తాను కాంగ్రెస్‌లోకి వెళుతున్నట్లు ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రైతు భరోసాకు దిక్కులేదని, అందరికీ రుణమాఫీ జరగలేదన్నారు. ఆసరా పింఛన్లను పెంచడంలో విఫలమైందన్నారు. సీఎంతో సహా మంత్రులు స్కాంలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎనిమిది నెలల పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఎర్రబెల్లి సూచించారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై29:** కేసముద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ డా.డి.రాజు తెలిపారు. బిఎ(కంప్యూటర్ అప్లికేషన్స్), బికాం(కంప్యూటర్స్), బిఎస్సీ (కంప్యూటర్ సైన్స్) లలో ప్రవేశాలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కేసముద్రము పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దోస్త్ లో కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఇక్కడ ప్రవేశం పొందవచ్చునని ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (ప్రభుత్వ జూనియర్ కళాశాల- కేసముద్రం) సంప్రదించాలని తెలిపారు. వివరాలకు 7780701084, 799 5911680, 8985469347 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ తరపున కొమ్ము రాజేందర్‌కు శుభాకాంక్షలు



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై29:** పారిస్‌లో జరుగుతున్న ఒలింపిక్స్ పోటీలకు టెక్నికల్ అంపైర్ గా నియామకం అయిన ఆత్మీయ సోదరుడు కొమ్ము రాజేందర్ ఫిజికల్ డైరెక్టర్ కేసముద్రం జడ్పిహెచ్ఎస్ ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు ప్యారిస్ నగరంలో జరిగే పారా ఒలంపిక్స్ కు ఇండియా తరుపున బాడ్మింటన్ క్రీడలకు టెక్నికల్ అఫిషియల్ గా వెళ్తున్న సందర్భంగా మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ తరపున ఆత్మీయ సోదరుడు కొమ్ము రాజేందర్ (అంతర్జాతీయ బాడ్మింటన్ ఎంపైర్) కు మా అందరి తరపున మా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

## కమిషనర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై29:** కేసముద్రం మండల కేంద్రం లోని ఎస్టీ కాలనీ సబ్ స్టేషన్ తండాలో విద్యార్థులకు బుక్కులు, పలకలు పంపిణీ చేసిన ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ అభిమాని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు వాంకుడోత్ తరుణ్ నాయక్. ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు బుక్కులు, పలకలు, పెన్నులు,పెన్సిల్ అందజేయడం విద్యార్థుల మధ్యన కమిషనర్ పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ కమిషనర్ కు ఫోన్ ద్వారా విద్యార్థులు అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వనభోజనాల కార్యక్రమం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై29:** ఆషాడ మాసం సందర్భంగా తొర్రూరు పట్టణానికి చెందిన శ్రీ మార్కండేయ చేనేత యువజన సంఘం సభ్యులు మరియు తొర్రూర్ ప్రాంత పద్మశాలీలు కలసికట్టుగా ఆషాడ మాస వనభోజనాలను ఖమ్మం రోడ్ లోని కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం యొక్క గౌరవాధ్యక్షుడు కందకట్ల సోమశేఖర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. వనభోజనాలలో భాగంగా పిల్లలు, పెద్దలు, ఆడపడుచులు ఆటపాటలతో, దండియా కోలాటలతో ఆనందంగా గడిపారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరుపుకోవాలని మానసిక వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని, పద్మశాలీల యొక్క ఐక్యత వర్ధిల్లాలని, పద్మశాలీలు ఐక్యతగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని సంఘ పెద్దలు అన్నారు. గౌరవాధ్యక్షులు వనం మోహన్,కూరపాటి జగన్ అధ్యక్షుడు చిలుకమారి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పారిపల్లి శ్రావణ్ కుమార్, కోశాధికారి ఆడెపు స్వామి సంఘ పెద్దలు బుధరపు శ్రీనివాస్, డా. కుసుమ సుదర్శన్, పెండం రమేష్, చిట్యాల శంకర్, చిట్యాల వెంకన్న, కస్తూరి పులేందర్, కోట వెంకటేశ్వర్లు, బైరి సతీష్, కూరపాటి శ్రీనాథ్, దుస్స శ్రీనివాస్, మామిడాల కోటేశ్వర్, కందగట్ల సోమన్న, బండారు కిరణ్,ఎలగందుల సంతోష్, రాపోలు సురేష్, ఆడెపు సంజీవ,రచ్చ కుమార్, మోతే శంకర్, మోతె విక్రమ్ మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.





## సంచలన ఫలితం.. రాఫెల్ నాదల్‌పై జకోవిచ్ ఘన విజయం!


పారిస్ ఒలింపిక్స్ 2024లో సంచలన ఫలితం నమోదైంది. సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జకోవిచ్ అసాధారణ ప్రదర్శనతో మరో దిగ్గజ ప్లేయర్, స్పెయిన్ స్టార్ రాఫెల్ నాదల్‌పై విజయం సాధించాడు.సోమవారం జరిగిన పురుషుల టెన్నిస్ సింగిల్స్ రెండో రౌండ్ పోరులో ఈ ఇద్దరు దిగ్గజాలు తలపడ్డారు. ఈ మ్యాచ్‌లో టాప్ సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 6-4 తేడాతో రఫేల్ నాదల్‌ను మట్టికరిపించాడు.జకోవిచ్ ధాటికి నాదల్ తేలిపోయాడు. వరుస సెట్లలో ఓడి ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నాడు. తొలి సెట్‌లో కనీస పోటీ ఇవ్వలేకపోయిన నాదల్.. రెండో సెట్‌లో మాత్రం కాస్త ప్రతిఘటించాడు. నువ్వా-నేనా అన్నట్లు సాగిన ఈ పోరులో 4-4తో సమంగా నిలిచారు. కానీ సెర్బియా స్టార్ ఏ మాత్రం తడబడకుండా ఆధిపత్యం చెలాయించి సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు.ఈ గెలుపుతో జకోవిచ్ టోర్నీలో ముందడుగు వేసాడు. మూడో రౌండ్‌కు అర్హత సాధించాడు. ఈ ఇద్దరూ దిగ్గజాలు తలపడటం ఇది 60వ సారి కాగా ఈ పారిస్ ఒలింపిక్స్ పోరే చివరి సారి కానుంది.

# ముంబై ఇండియన్స్‌ను వీడుతున్న రోహిత్ శర్మ..



టీమిండియాలో మహేంద్ర సింగ్ ధోని తర్వాత ఆ స్థాయిలో విజయవంతమైన కెప్టెన్ గా రోహిత్ శర్మ పేరు గడించాడు. హిట్ మ్యాన్ గా సరికొత్త రికార్డులను సృష్టించాడు.స్వదేశంలో జరిగిన వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయినప్పటికీ.. టి20 వరల్డ్ కప్ ఫైనల్ లో దక్షిణాఫ్రికా పై విజయం సాధించి.. టీమిండియా కు ట్రోఫీ అందించాడు. ఐసీసీ వన్డే వరల్డ్ కప్ ఓటమిని దానిద్వారా భర్తీ చేశాడు. టి20 వరల్డ్ కప్ టీం ఇండియా గెలిచిన తర్వాత .. టీ -20 ఫార్మాట్ కు రోహిత్ గుడ్ బై చెప్పేశాడు.. ఇటీవల కుటుంబంతో కలిసి విహారయాత్రకు వెళ్ళాడు. శుక్రవారం సాయంత్రం ఇండియాకు తిరిగివచ్చాడు. శనివారం సాయంత్రం శ్రీలంక బయలుదేరి వెళ్లిపోయాడు. ప్రస్తుతం టీమిండియా శ్రీలంకలో పర్యటిస్తోంది. మూడు టి20 లు, మూడు వన్డే మ్యాచ్లు ఆడనుంది. టి20 టోర్నీకి సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తున్నాడు. మూడు టి20 మ్యాచ్ లో భాగంగా ఇప్పటికే టీమ్ ఇండియా 2-0 తేడాతో సిరీస్ దక్కించుకుంది. మొదటి టీ20లో 43 రన్స్, రెండవ టి20 లో 7 వికెట్ల తేడాతో టీమిండియా గ్రాండ్ విక్టరీలు అందుకుంది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ దక్కించుకుంది. మంగళవారం చివరి %%20 మ్యాచ్ భారత్ ఆడుతుంది. ఈ టోర్నీ ముగిసిన తర్వాత ఆగస్టు 3 నుంచి శ్రీలంకతో వన్డే టోర్నీ మొదలవుతుంది. 3 మ్యాచ్ ల ఈ టోర్నీకి రోహిత్ శర్మ నాయకత్వం వహిస్తాడు. అందులో భాగంగానే విహారయాత్ర నుంచి ఇండియాకు వచ్చిన తర్వాత.. వెంటనే శ్రీలంక వెళ్లిపోయాడు. అతనితోపాటు శ్రేయస్ అయ్యర్ కూడా ఉన్నాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక వార్త చక్కర్లు కొడుతోంది. వచ్చే ఐపిఎల్ సీజన్లో రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడకపోవచ్చని ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే గత సీజన్లో రోహిత్ శర్మను పక్కనపెట్టి ముంబై యాజమాన్యం హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ అప్పగించింది. గుజరాత్ జట్టు నుంచి అతడిని రిటైన్ చేసుకొని కెప్టెన్ గా నియమించింది. హార్దిక్ కెప్టెన్ గా వచ్చిన నాటి నుంచి అతనిపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనికి ముంబై జట్టు ఆటతీరు కూడా తోడు కావడంతో నెట్టింట హార్దిక్ తీవ్ర విమర్శలకు గురయ్యాడు. ఇదే సమయంలో హార్దిక్ పాండ్యా వ్యక్తిగత జీవితం కూడా ఒడిదుడుకులకు గురైంది. ఇటీవల హార్దిక్ తన భార్య నటాషాకు విడాకులు కూడా ఇచ్చాడు. ముంబై ఇండియన్స్ జట్టు సారథ్య బాధ్యతల నుంచి తొలగించిన నేపథ్యంలో రోహిత్ శర్మ తన దారి తను చూసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ నెల 31న బీసీసీఐ ఐపీఎల్ ఫ్రాంచైజీ జట్లతో సమావేశం కానుంది. రిటైన్ నిబంధనను 8 మంది ఆటగాళ్లకు పెంచాలని జట్ల యాజమాన్యాలు కోరుతుం టే.. పాత నిబంధన ప్రకారమే రిటైన్ సాగుతుందని బిసిసిఐ చెబుతోంది. ఫ్రాంచైజీ జట్లు ఒత్తిడి తీసుకొస్తున్న నేపథ్యంలో బీసీసీఐ ఒక అడుగు వెనక్కి వేస్తుందా? లేక పాత పద్ధతినే కొనసాగిస్తుందా? అనేది చూడాల్సి ఉంది.ఇక ఐపీఎల్ 2025 సీజన్ కు సంబంధించి వేలం త్వరలో జరగనుంది. ఈ వేలంలో రోహిత్ శర్మ పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ముంబై జట్టు నుంచి అతడు బయటికి వస్తే ఢిల్లీ లేదా లక్నో, కోల్ కతా యాజమాన్యాలు అతడిని కెప్టెన్ గా తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. 2013లో ముంబై జట్టు నాయకత్వ బాధ్యతలు స్వీకరించిన రోహిత్.. ఐదు ట్రోఫీలు అందించాడు. గత మూడు సీజన్లలో అతడు నాయకుడిగా విఫలం కావడంతోనే%%% హార్దిక్ పాండ్యాను కెప్టెన్ గా నియమించామని అప్పట్లో ముంబై జట్టు యాజమాన్యం ప్రకటించింది. అయితే తనను కెప్టెన్సీ నుంచి పక్కకు తప్పించడంతో రోహిత్ ముంబై జట్టు నుంచి బయటికి వచ్చేందుకు నిర్ణయం తీసుకున్నాడని తెలుస్తోంది. ఒకవేళ మెగా వేలంలోకి రోహిత్ కనుక వెళితే కచ్చితంగా 30 కోట్లకు మించిన ధరతో ఫ్రాంచైజీ జట్లు కొనుగోలు చేస్తాయని క్రీడా విశ్లేషకులు అంటున్నారు.

## ఓడినప్పటికీ ఎన్నో విషయాలు నేర్చుకున్నాను.. ఆమె నాకు స్ఫూర్తి: రమిత



**ఇంటర్నెట్ డెస్క్:** పారిస్ ఒలింపిక్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో భారత షూటర్ రమిత జిందాల్ నిరాశపర్చింది.సోమవారం జరిగిన ఫైనల్ పోరులో ఆమె ఏడో స్థానానికి పరిమితమైంది. తొలిసారి ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొన్న ఆమె.. తాను ఓడినప్పటికీ ఎన్నో విషయాలు ఇక్కడ నేర్చుకున్నానని తెలిపారు. తన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు.''ఇక్కడ పోటీల అనుభవం ఎంతో బాగుంది. ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. భవిష్యత్‌లో మరింత మెరుగయ్యేందుకు వీటిని ఉపయోగించుకుంటాను" అని రమిత తెలిపారు.షూటింగ్‌లో కాంస్యం గెలిచిన మను బాకర్ పై రమిత ప్రశంసలు కురిపించారు. తనతోపాటు చాలా మందికి స్ఫూర్తి అని అన్నారు. మను బాకర్ ఎంతో కష్టపడతారని.. ఈ పతకానికి పూర్తి అర్హురాలు అని పేర్కొన్నారు. ఆమె అంకితభావం, విజయాలకు అందరూ గర్వపడతారన్నారు. ''మను మెడల్ సాధించిన తర్వాత మరింత విశ్వాసం పెరిగింది. ఆమె పతకం గెలిచినప్పుడు .. మేం కూడా సాధిస్తామనే ప్రేరణ మాలో కలిగింది" అని ఆమె వెల్లడించారు.''మను బాకర్ నాకు స్ఫూర్తి. నేను నా కెరీర్ ప్రారంభించినప్పుడు ఆమె అప్పటికే టోక్యోలో ఉంది. మంచి ఫామ్‌లో కూడా ఉంది. ఆమెను నేను చాలా కాలంగా చూస్తున్నాను. ఇక షూటింగ్ విభాగంలో అందరూ ఎంతో శ్రమించారు. జట్టు మంచి ఫామ్‌లో ఉంది. మరిన్ని పతకాలు వచ్చే అవకాశం ఉంది" అని రమిత జిందాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం ఖాయమయ్యేలా కన్పిస్తోంది. షూటింగ్ 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో మను బాకర్ - సరబ్‌జోత్ సింగ్ జోడీ మూడో స్థానంలో నిలిచింది. కాంస్యం బరిలో చోటు దక్కించుకుంది.

# హైదరాబాద్‌లో మరో క్రికెట్ స్టేడియం..

### - 100 ఎకరాల్లో.. లక్ష సీటింగ్ కెపాసిటీతో..!



నగరంలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) సిద్ధమవుతోంది. హైదరాబాద్ శివార్లలో 100 ఎకరాల్లో.. లక్ష సీటింగ్ కెపాసిటీతో పాటు అధునాతన సౌకర్యాలతో కొత్త స్టేడియం నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ విషయాన్ని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు మీడియాకు తెలిపారు.అంతర్జాతీయ స్టేడియంతో పాటు 8 ఉమ్మడి జిల్లాల్లో మినీ స్టేడియాలను నిర్మిస్తామని చెప్పారు. బుధవారం ఉప్పల్ స్టేడియంలో ఓ ఛానెల్‌తో మాట్లాడిన ఆయన.. కొత్త స్టేడియంతో పాటు జిల్లాల్లోని మినీ స్టేడియాల నిర్మాణానికి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అనుమతిచ్చిందని చెప్పారు.భూములు సేకరించిన వెంటనే కొత్త స్టేడియాల నిర్మాణానికి బీసీసీఐ నిధులు ఇవ్వనుందన్నారు. ప్రభుత్వం నుంచి భూములు లీజ్ తీసుకోకుండా హెచ్‌సీఏ తరఫున కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. **భూములు కొనుగోలు చేస్తాం..**'హైదరాబాద్‌తో పాటు జిల్లాల నుంచి ప్రతిభ కలిగిన క్రికెటర్లు వెలుగులోకి రావాలనేదే మా లక్ష్యం. అందుకోసం జిల్లాల్లో మినీ స్టేడియాలను నిర్మించాలనుకుంటున్నాం. ఇప్పటికే ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వాన్ని సంప్రదించాం. భూములను లీజు తీసుకోకుండా హెచ్‌సీఏ తరఫున డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తాం.మార్కెట్ ప్రైజ్ అయినా.. ప్రభుత్వ ధర.. అయినా లేదా.. ప్రభుత్వం ఇచ్చే డిస్కౌంట్ ధర అయినా చెల్లించి భూములు కోనుగోలు చేస్తాం. ప్రైవేట్ వ్యక్తుల నుంచి కాకుండా ప్రభుత్వం నుంచి భూములు కొనుగోలు చేస్తే న్యాయపరమైన చిక్కులు రావు. ఇప్పటికే ఈ విషయంపై క్రీడా మంత్రిత్వశాఖతో పాట అధికారులు, జిల్లా కలెక్టర్లను అప్రోచ్ అయ్యాం. **100 ఎకరాల్లో స్టేడియం..** ప్రభుత్వం నుంచి మాకు సానుకూల స్పందన వచ్చింది. సీఏం రేవంత్ రెడ్డి కూడా త్వరలోనే మాకు అపాయింట్‌మెంట్ ఇస్తానని చెప్పారు. పూర్తి ప్రపోజల్స్‌తో రావాలని సూచించారు. ఇప్పటికే ప్రపోజల్స్ అన్నీ సిద్ధం చేశాం. జిల్లాలతో పాటు హైదరాబాద్ నగర శివార్లలోనూ 100 ఎకరాల్లో అధునాతన సౌకర్యాలతో పాటు లక్ష సీటింగ్ కెపాసిటీతో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటున్నాం. **ఉప్పల్ స్టేడియం సరిపోవడం లేదు..** ప్రస్తుత ఉప్పల్ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 38 వేలు. సీట్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అంతర్జాతీయ మ్యాచ్‌లతో పాటు ఐపీఎల్ సందర్భంగా సమస్యలు వస్తున్నాయి. 38 వేల సీట్లు ఉంటే 2 లక్షల మంది మ్యాచ్ చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అందుకే లక్ష సీటింగ్ కెపాసిటీతో మైదానాన్ని నిర్మించాలనుకుంటున్నాం.100 ఎకరాల్లో ఈ స్టేడియం ఉండాలనుకుంటున్నాం. ముఖ్యంగా రంజీ ట్రోఫీ సందర్భంగా మాకు స్డేడియాల కొరత ఏర్పడుతోంది. కొన్ని గ్రౌండ్స్‌ను లీజుకు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. రంజీ మ్యాచ్‌ల కోసం ఒక నాలుగు, ఐదు మైదానాలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకే చోట క్రికెట్ క్యాంపస్ ఏర్పాటు చేసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవు.ఇందులో ఓ పెద్ద అంతర్జాతీయ స్టేడియంతో పాటు పది చిన్న మైదానాలు ఏర్పాటు చేసుకుంటే అన్ని విధాలుగా ఉపయోగపడుతాయి. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్టేడియం నిర్మాణంతో పాటు జిల్లాల్లో స్టేడియాలు ఏర్పాటు చేసేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి అనుమతిచ్చింది. స్థలం కొనుగోలు చేసిన వెంటనే ఫండ్స్ ఇచ్చేందుకు బీసీసీఐ సిద్ధంగా ఉంది.'అని జగన్‌మోహన్ రావు తెలిపారు.

## మను బాకర్ శిక్షణకు ఎంత ఖర్చు చేశామంటే..: కేంద్ర మంత్రి



**ఇంటర్నెట్ డెస్క్:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం అందించిన షూటర్‌గా మను బాకర్ ఘనత సాధించారు. 10మీ ఎయిర్ పిస్టల్‌లో కాంస్య పతకం సాధించిన ఈ 22 ఏళ్ల అమ్మాయి..స్ఫూర్తిదాయక ప్రదర్శనతో కోట్లాది క్రీడాభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. దీంతో ఆమెపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆమెకు అభినందనలు తెలిపారు. పతకం వెనక ఆమె పడ్డ కష్టాన్ని, పొందిన శిక్షణ గురించి వివరించారు.''పారిస్ ఒలింపిక్స్‌లో తొలి పతకాన్ని భారత్‌కు అందించి మను బాకర్ దేశం గర్వపడేట్లు చేశారు. తాను 'ఖేలో ఇండియా'లో భాగమని చెప్పారు. ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. దేశంలో క్రీడలకు మౌలిక సదుపాయాల కల్పన పెరిగింది. పాఠశాలలు, కళాశాలల స్థాయిలోనే క్రీడా నైపుణ్యాలను గుర్తించి.. తగిన శిక్షణ ఇస్తున్నారు. మంచి కోచ్‌లను నియమించి మెరుగయ్యేందుకు కృషి చేస్తున్నారు. టాప్స్ పథకం కింద ఆటగాళ్లు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఏర్పాట్లు చేశారు" అని వివరించారు.''మనూ బాకర్ శిక్షణ కోసం ప్రభుత్వం దాదాపు రూ.2 కోట్లు ఖర్చు పెట్టింది. శిక్షణ కోసం జర్మనీ, స్విట్జర్లాండ్‌కు పంపించాం. ఆమెకు కావాల్సిన కోచ్‌ను నియమించుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించాం. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే ఆటగాళ్లందరికీ ఇదే విధంగా తోడ్పాటునందిస్తున్నాం. పారిస్ ఒలింపిక్స్‌లో ఇతర భారత క్రీడాకారులు కూడా గొప్పగా రాణిస్తారు" అని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.పారిస్ ఒలింపిక్స్‌లో ఆదివారం మహిళల 10మీ ఎయిర్ పిస్టల్‌లో మను బాకర్ కాంస్యం సాధించి భారత పతకాల ఖాతా తెరిచిన విషయం తెలిసిందే. రజతం కోసం హోరాహోరీగా పోటీపడ్డ ఆమె 221.7 స్కోరుతో ఆఖరికి మూడో స్థానంలో నిలిచింది. క్వాలిఫికేషన్‌లో 580 స్కోర్ చేసి మూడో స్థానంలో నిలిచిన మను.. ఫైనల్లోనూ అదిరే ప్రదర్శన చేసింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో విజయ్ కుమార్ రజతం, గగన్ నారంగ్ కాంస్యం గెలిచాక.. ఓ భారత షూటర్ పతకం గెలవడం ఇదే తొలిసారి.

## గురి తప్పిన పురుషులు..!

ఒలింపిక్స్ 2024లో భారత ఆర్చర్లు వరుసగా నిరాశపరుస్తూనే ఉన్నారు. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అభిమానులను నిరుత్సాహానికి గురి చేస్తూనే ఉన్నారు. నిన్న మహిళల టీం పోటీలో భారత మహిళలు దారుణమైన ప్రదర్శన కనబర్చగా.. పురుషులు కూడా వారిలో ఫాలో అయ్యారు. తాజాగా జరిగిన క్వాటర్ ఫైనల్స్ మ్యాచ్ లో టర్కీ చేతిలో 2-6 తేడాతో ఓడిపోయారు.అయితే భారత ఫ్యాన్స్ కు ఎన్నో ఆశలు ఉన్న ఆర్చర్ ధీరజ్ ఈ మ్యాచ్ లో నిరాశపరిచాడు. కేవలం రెదనుసార్లు మాత్రమే 10 స్కోర్ చేయగా.. 7 స్కోర్ తో ఆరంభించాడు. దాంతో మొదటి సెట్ లో 57-53 తేడాతో టీమిండియా సులువుగా టర్కీకి రెండు పాయింట్స్ ఇచ్చేసింది. ఆ తర్వాత రెండో సెట్ లో కూడా మాన ఆర్చలు కనీస పోటీ ఇవ్వలేకపోయారు. 52-55 తేడాతో మరో రెండు పాయింట్స్ కూడా ఇచ్చేసారు. ఇక తప్పక గెలవాల్సిన మూడో సెట్ లో 55-54 తో 2 పాయింట్స్ సాధించింది. కానీ చివరి సెట్ లో 54-58 తో ఓడిపోయింది. దాంతో టర్కీ 2-6 తేడాతో విజయం సాధించి సెమీస్ లోకి ఎంట్రీ ఇచ్చింది.





## ముందజలో లక్ష్య సేన్..

ప్యారిస్ ఒలింపిక్స్‌లో భాగంగా నేడు జరిగిన బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ మ్యాచ్ లో భారత స్టార్ ప్లేయర్ లక్ష్య సేన్ విజయం సాధించాడు. గ్రూప్ ఎల్ లో ఉన్న లక్ష్య సేన్ రెండో రౌండ్ మ్యాచ్ లో బెల్జియంకు చెందిన జూలియన్ కరాగీతో జరిగిన మ్యాచ్ లో వరుస సెట్లలో విజయం సాధించాడు. అతను 21-19, 21-14 పాయింట్లతో కరాగీ ని ఓడించి మూడో రౌండ్‌లోకి ప్రవేశించాడు. కాగా, లక్ష్య సేన్ తన తదుపరి 31న జరగనుండగా.. ఈ మ్యాచ్‌లో ఇండోనేషియన్ ఆటగాడు జోనాటన్ క్రిస్టీ తో తలపడనున్నాడు..

# రూ.37 కోట్ల విలువైన ఆస్తిని కొన్న స్టార్ హీరో కొడుకు..!



బాలీవుడ్ నటుడు షారూఖ్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ దక్షిణ ఢిల్లీలోని పంచశీల్ పార్క్‌లోని రెండు అంతస్తుల బిల్డింగ్ ను రూ. 37 కోట్లకు కొనుగోలు చేశాడు.ఆస్తి బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్ ఇప్పటికే అతని తల్లిదండ్రులు, షారుఖ్, గౌరీ ఖాన్‌ల యాజమాన్యంలో ఉంది. వీరు గతంలో అక్కడే నివసించారు. ది ఎకనామిక్ టైమ్స్ నివేదించిన ప్రకారం.. ఈ ఏడాది మేలో ఈ బిల్డింగ్ కు సంబంధించిన లావాదేవీలు జరిగాయి. రూ. 2.64 కోట్ల విలువైన స్టాంప్ డ్యూటీ చెల్లించారు. 2023లో షారుఖ్ కూతురు సుహానా ఖాన్ అలీబాగ్‌లో ఓ ప్రాపర్టీని కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చాయి.ది ఎకనామిక్ టైమ్స్ ప్రకారం.. సుహానా ఖాన్ థాల్ విలేజ్, అలీబాగ్‌లోని ప్రాపర్టీలో రూ. 12.91 కోట్లకు పెట్టుబడి పెట్టింది. సుహానా రూ. 77.46 లక్షల స్టాంప్ డ్యూటీని కూడా చెల్లించింది. ఆర్యన్ ఖాన్ తన తండ్రి షారూఖ్ ఖాన్ లాగా నటుడు అయితే అవ్వలేదు. అతను 'స్టార్‌డమ్' పేరుతో ఆరు ఎపిసోడ్‌ల డిజిటల్ సిరీస్‌తో దర్శకుడిగా పరిచయం కానున్నాడు. ఈ సిరీస్‌లో బాబీ డియోల్ నటించారు. రణబీర్ కపూర్ అతిథి పాత్రలో నటిస్తున్నారు. ఆర్యన్ ఇటీవలే షో షూట్‌ను ముగించాడు.

# మొన్న సమంత.. నేడు నయనతార..



సోషల్ మీడియా తరచుగా సెలబ్రిటీలకు యుద్ధభూమిగా మారుతూ ఉంటుంది. గతంలో సమంత తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్న ఫోటో ఒకటి చర్చనీయాంశమైంది. ఆమె అప్పట్లో హైడ్రోజన్ పెరాక్సైడ్, డిస్టిల్డ్ వాటర్ మిశ్రమంతో ఆవిరి పట్టడం మంచి ఎంపిక ఇది మ్యాజిక్ లాగా పనిచేస్తుంది.. అవనవసరంగా మాత్రలు మింగడం మానుకోండి." అని సమంత స్టోరీలో రాసుకొచ్చింది. అయితే ఈ విధానాన్ని కొంతమంది వైద్యులు సోషల్ మీడియాలో తప్పుపట్టారు. అప్పటికే దెబ్బ తిన్న ఊపిరి తిత్తులలోకి హైడ్రోజన్ పెరాక్సైడ్ ప్రవేశిస్తే, న్యుమోనియా సహా పలు వ్యాధులను కలగజేస్తుంది. కొన్నిసార్లు మరణానికి దారి తీస్తుందని హెచ్చరించారు.అలాగే లేడీ సూపర్ స్టార్ నయనతార పంచుకున్న ఓ పోస్ట్ కూడా చర్చకు దారి తీసింది. ఈ ఏడాదిలోనే ఇన్‌స్టాలోకి అడుగుపెట్టిన నయనతార.. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉంటున్నారు. ఇన్‌స్టా వేదిక తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మందారపువ్వులతో చేసే టీ గురించి పోస్ట్ పెట్టారు. ఆ టీ తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు. దీనివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలుయన్నాయని వెల్లడించారు. రోగ నిరోధక శక్తి పెరుగుతుందని.. మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు. దీనిపై ఓ వైద్యుడు స్పందించాడు. ది లివర్ డాక్టర్ అనే ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టాడు. 8.7 మిలియన్ల మంది ఫాలోవర్స్‌ను ఆమె తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆమె మాటల్లో నిజం లేదని పేర్కొన్నాడు. ఆయన ట్వీట్ వైరల్‌గా మారడంతో నయనతార తన పోస్ట్‌ను తొలగించారు.ఈ పోస్ట్‌పై విమర్శలు రావడంతో తొలగించిన నయనతార.. తాజాగా ఇన్‌స్టాలో ఆసక్తికర సందేశాన్ని పంచుకున్నారు. "తెలివి తక్కువ వారితో వాదించవద్దు. ఆ విధంగా మిమ్మల్ని వారి స్థాయికి తీసుకువెళ్లి, ఓడిస్తారు" అని అమెరికన్ రైటర్ మార్క్ ట్వైన్ సూక్తిని నయన్ షేర్ చేశారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తనని విమర్శించిన వారిని ఉద్దేశించే ఈవిధంగా పెట్టారని పలువురు భావిస్తున్నారు.




# అల్లు శిరీష్ 'బడ్డీ' సినిమా టికెట్ రేట్ల తగ్గింపు

**హైదరాబాద్:** అల్లు శిరీష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్‌లు. శామ్ ఆంటోన్ దర్శకుడు. స్టూడియో గ్రీన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. అడ్వెంచర్, యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందిన ఈ సినిమా ఆగస్టు 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో 'బడ్డీ' టికెట్ రేట్లను తగ్గిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సింగిల్ స్క్రీన్స్ లో రూ.99, మల్టీప్లెక్స్‌లో రూ.125గా నిర్ణయించారు. ఎక్కువ మంది ఆడియన్స్‌కు సినిమా చేరువ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

# కొత్తగా కనిపించనున్న బాలకృష్ణ.. భారీ ప్లాన్ వేసిన బాబీ!

సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం తన కెరీయర్లో 109 వ సినిమాతో బిజీగా ఉన్నారు. కె ఎస్ రవీంద్ర అలియాస్ బాబి ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.ఈ సినిమా కోసం అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.మరోవైపు బాలకృష్ణ చేస్తున్న ప్రతి సినిమా ఈమధ్య బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలుస్తోంది. అఖండ, వీరసింహారెడ్డి, ఈ మధ్యనే విడుదలైన భగవంత్ కేసరి ఇలా వరుసగా హిట్ సినిమాలతో దూసుకు వెళుతున్న బాలయ్య.. ఈసారి కూడా హిట్ అందుకుంటారు అని అభిమానులు ఎదురుచూస్తున్నారు.అయితే దర్శకుడు బాబి ఈ సినిమాకి సంబంధించిన విషయాలను పెద్దగా బయటకు చెప్పడం లేదు. కానీ తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో బాలకృష్ణ ఒక పవర్ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారట. ఇప్పటిదాకా ఇంతకుముందు అన్నాడు బాలకృష్ణ కనిపించినటువంటి స్వాగ్ ఉన్న పాత్రలో.. బాలకృష్ణ ఈ సినిమాలో కనిపించనున్నారు.తొడ కొట్టడం, మీసం తిప్పడం లాంటి రొటీన్ మేనరిజమ్స్ కాకుండా బాలకృష్ణ కోసం.. బాబీ కొన్ని ఆసక్తికరమైన మేనరిజమ్స్ పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్ లో.. ఆ మేనరిజమ్స్ ప్రేక్షకులను బాగా అలరిస్తాయని తెలుస్తోంది.ఏదేమైనా బాలకృష్ణలో ఇంతకుముందు ఎప్పుడు చూడనటువంటి.. ఒక విభిన్న పాత్రలో బాబీ ఈ సినిమాలో చూపించానున్నారు అని చెప్పుకోవచ్చు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ తమన్ ఈ సినిమాకి సంగీతాన్ని అందిస్తున్నారు. బాలీవుడ్ డ్యూటీ ఊర్వశి రౌతెల ఒక కీలక పాత్రలో కనిపించనుంది. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. సినిమా టైటిల్, విడుదల తేదీ వాటి విషయాలు త్వరలో తెలియనున్నాయి.




# చికిత్స కోసం యూఎస్‌కు షారుఖ్‌ఖాన్..!


బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ యూఎస్‌కు వెళ్లనున్నాడన్న వార్త ఒకటి బీటౌన్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం కంటి నొప్పి కారణంగా డాక్టర్లను సంప్రదించాడు షారుఖ్‌ఖాన్.అయితే అత్యవసర చికిత్స కోసం యూఎస్ వెళ్లాలని డాక్టర్లు సూచించారు. ఈ నేపథ్యంలో షారుఖ్‌ఖాన్ ఇవాళ రాత్రి కానీ లేదా రేపు యూఎస్‌కు పయనం కానున్నాడట.షారుఖ్ ఖాన్ వెంట సతీమణి గౌరీఖాన్, కుమారుడు ఆర్యన్ ఖాన్ కూడా యూఎస్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా షారుఖ్‌ఖాన్‌కు అత్యవసర చికిత్స అని వార్తలు రావడంతో ఆందోళనకు లోనవుతున్నారు అభిమానులు. బాద్ షా కంటి బాధ నుంచి త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఈ ఏడాది కోల్‌కతాలో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా షారుఖ్‌ఖాన్ వడదెబ్బకు లోనైన విషయం తెలిసిందే.



# ధనుష్‌కు షాక్.. ఇకపై సినిమా చేయాలంటే కండీషన్స్ అప్లై

హీరో, హీరోయిన్ల విషయంలో తమిళ నిర్మాతల మండలి సంచలన నిర్ణయాలు తీసుకుంది. అడ్వాన్సులు తీసుకుని సినిమాలు పూర్తి చేయని నటీనటులపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.ప్రధానంగా హీరో ధనుష్ వ్యవహార శైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.తమిళ నిర్మాతల మండలి, తమిళనాడు థియేటర్ యజమానుల సంఘం, మల్టీప్లెక్స్ ఓనర్స్ అసిసోయేషన్, తమిళనాడు ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు చెన్నైలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఆగస్టు 15 తర్వాత సినిమా షూటింగ్స్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించింది. పెండింగ్‌లో ఉన్న సినిమాలు పూర్తి చేసిన తర్వాతే కొత్త సినిమాలు మొదలు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఇక పెండింగ్‌లో ఉన్న మూవీల కోసం నటులు తీసుకున్న అడ్వాన్సులకు సంబంధించి ఓ రిపోర్టును కోరింది నిర్మాతల మండలి. ఇకపై ఒక సినిమా పూర్తయ్యాకే మరో సినిమాకు కాల్‌షీట్ ఇచ్చేలా హీరో, హీరోయిన్లకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇకపై ఏ హీరోయిన్, హీరో అడ్వాన్సులు తీసుకోకుండా నిషేధం విధించినట్లయింది.ప్రధానంగా రాయన్ మూవీ సక్సెస్‌తో జోష్‌లో ఉన్న ధనుష్‌కు షాకిచ్చింది నిర్మాతల మండలి. ధనుష్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది. అడ్వాన్స్ తీసుకుని షూటింగ్స్ పూర్తి చెయ్యడంలేదని ధనుష్‌పై నిర్మాతలు ఫిర్యాదు చేశారు. దీంతో ఇకపై నిర్మాతల మండలి పర్మిషన్ ఉంటేనే ధనుష్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.









# తెల్లచీర కట్టిన మౌనీరాయ్... రాహుల్ ద్రవిడ్‌తో ఊర్వశీ ఫొటో

అభిమానులకు బోనాల శుభాకాంక్షలు తెలియజేస్తూ తమన్నా 'ఓదెల 2' పోస్టర్ పంచుకుంది. అందులో ఆమె బోనమెత్తుకుని కనిపించింది. తమన్నా ప్రధాన పాత్రలో అశోక్ తేజ తెరకెక్కిస్తున్న చిత్రమే 'ఓదెల 2'.టీమ్ఇండియా మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో కలిసి పారిస్‌లో దిగిన ఫొటోను పంచుకుంది ఊర్వశీ రౌతేలా.తెలుపు రంగు చీరలో ఫొటోలకు పోజిచ్చింది మౌనీరాయ్. తమన్నా

